విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శనివారం 12 ఏప్రిల్, 2025. 4 పేజీలు

పూలే విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి ఆనం, సోమిరెడ్డి,

విశాలాంధ్ర– నెల్లూరు టౌన్: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నగరంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నగరంలోని బాలాజీనగర్ పూలే బొమ్మ సెంటర్‌లో పూలే దంపతుల విగ్రహాలకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, పలువురు జిల్లా అధికారులు బీసీ సంఘ నాయకులు, ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు పూలే అని, పేదవర్గాల కోసం పూలే చేసిన సేవలను కొనియాడారు. పూలే అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ పయనించి బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మా గ్రామం మీదుగా గ్యాస్ పైపులైన్ వేయవద్దు

విశాలాంధ్ర–ముత్తుకూరు : మా గ్రామం మీదుగా బిపిసి ఐఎల్ కంపెనీ గ్యాస్ పైప్ లైన్ వేయవద్దని కృష్ణపట్నం గ్రామం ప్రజలు పబ్లిక్ హియరింగ్ లో వ్యతిరేకించారు. కృష్ణపట్నం పోర్టు నుండి హైదరాబాదుకు బిపిసిఐఎల్ కంపెనీ గ్యాస్ పైప్ లైన్ వేసేందుకై ప్రభుత్వం నుండి అనుమతులు పొందింది. అయితే తమ గ్రామం మీదుగా గ్యాస్ పైప్లైన్ వెళ్లడం వల్ల భవిష్యత్తులో తమకు తమ గ్రామ ప్రజలకు ప్రమాదం అవకాశం ఉందని కావున తమ గ్రామానికి దూరంగా ఈ పైప్ లైన్ ను తీసుకెళ్లాలని గ్రామస్తులు తాసిల్దార్ స్వప్న కోరారు. ఇప్పటికే కృష్ణపట్నం పోర్టు థర్మల్ విద్యుత్తు ప్రాజెక్టు కారణంగా తమ గ్రామం పూర్తిగా కాలుష్యంతో నిండిపోయిందని, గ్యాస్ పైప్ లైన్ కూడా తమ గ్రామం మీదుగా వెళితే తమ గ్రామానికి మరింత ఉప్పు వాడే ప్రమాదం ఉందని గ్రామస్తులు అర్జీల ద్వారా తాసిల్దార్ కు విన్నవించారు. శుక్రవారం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో అధికారులకు చుట్టేదురైంది. ఈ కార్యక్రమంలో బిపిసిఐఎల్ అధికారులు, డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్, సర్వేయర్ అనురూప్, నాయకులు ఏకొల్లు కోదండరామయ్య, ఈదురు రామ్మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు భోనిగి ఆనందయ్య, రాగాల శివకృష్ణ, మామిడాల సీనయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

పూలేకి నివాళి అర్పించిన అడిషనల్ ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు:పోలీసు కార్యాలయం నందు శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు.ప్రజల హక్కుల కోసం పోరాడిన పోరాట యోధుడు.భారతీయ సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, రచయిత.బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 లో పూనేలో ప్రారంభించిన స్థాపకుడు.వితంతువులు, గర్భవతుల రక్షణ కోసం ప్రత్యేక ఆశ్రమాలు నిర్మించినటువంటి సంఘ సంస్కర్త.తన భార్య సావిత్రీ బాయిపూలే కు చదువునేర్పి ఆమెని ఉపాధ్యాయురాలుగా తయారుచేసి మహిళా లోకానికి విద్యను అందించిన సమాజ సేవకులు పూలే,వెనుకబడిన వర్గాల సాధికారత కోసం వారు చేసిన కృషి ప్రపంచానికే ఆదర్శంబలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, సమసమాజ స్థాపనకు అహర్నిశలు శ్రమించిన ధీశాలి.వారి ఆశయాలు నేటితరాలకు స్ఫూర్తి.జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, నమస్సుమాంజలు అర్పించిన నెల్లూరు జిల్లా పోలీసులు

బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది :ఆనం

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : బీసీల సంక్షేమం, రాజకీయ ప్రాధాన్యతకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, పలువురు బీసీ నాయకులు, అధికారులు హాజరయ్యారు. తొలుత మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి మంత్రి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో జయంతి వేడుకలను ప్రారంభించారు. జిల్లాలో 500మంది బీసీ యువతకు స్వయం ఉపాధిపథకాల కింద 11.4 కోట్ల సబ్సిడీ రుణాల మెగా చెక్కును మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ యావత్ భారతదేశం గర్వించదగ్గ మహనీయుడు పూలే అని, ఆయన గొప్పగొప్ప ఆలోచనలతో దేశంలో అట్టడుగున వున్న ప్రజలకు మేలు చేకూరేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. విద్యలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి కూడా విద్యను అందించాలనే లక్ష్యంతో తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఈ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నూతన విద్యావిధానం అమలుకు అనేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. జిల్లాలో కూడా విద్యాభివృద్ధికి జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేకంగా శ్రద్ధపెడుతున్నారని, ఎలాంటి కార్యక్రమాలు అమలుచేయాలో కూడా తాము చర్చించినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరులో బాలికా విద్యకు పెద్దపీట వేస్తూ అనేక గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పిఎం సూర్యఘర్ పథకం ద్వారా రెండు కిలోవాట్ల కెపాసిటీ రూ.1.20లక్షలు విలువ గల సోలార్ ప్యానల్స్‌ను కేంద్రప్రభుత్వం 60వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేలు సబ్సిడితో అందిస్తుందని చెప్పారు. కేవలం రూ.40వేలు మాత్రమే లబ్ధిదారులు ఖర్చుపెడితే జీవితాంతం ఉచితంగా విద్యుత్‌ను వినియోగిం చుకుంటూ, మిగులు విద్యుత్‌ను ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రతినెలా లబ్ధిదారుని ఖాతాకు నగదు జమచేస్తుం దన్నారు. బీసీ యువత ఉద్యోగ అవకాశాల పెంపుదల కోసం బీసీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటుచేసి ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.సివిల్ సర్వీసు ఉద్యోగాలు, ఇతర ఉన్నత ఉద్యోగాలు పొందేలా ఈ స్టడీ సర్కిళ్లు ఉపయోగపడుతున్నాయన్నారు. అలాగే త్వరలో నిర్వహించనున్న మెగా డిఎస్‌సి పరీక్షల్లో విజయం సాధించేలా బీసీ యువతకు రాష్ట్రంలోని 26 జిల్లాలో జిల్లాకు 220మంది చొప్పున 5720మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత డిఎస్‌సి కోచింగ్‌ను ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 47 కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. మూడునెలల శిక్షణ అనంతరం రూ.6200 విలువ గల కుట్టు మిషన్‌ను ఉచితంగా అందించి మహిళలు స్వశక్తితో జీవించేలా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. తొలుత పలువురు బీసీ సంఘ నాయకు లు బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అమలుచేయాలని కోరగా, ఇందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా వుందని, అయితే ఇది రాజ్యాంగపరమైన అంశమని, కేంద్రప్రభు త్వం ఆమోదించిన వెంటనే అమలు చేసేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సిద్ధంగా వుందని మంత్రి చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందని, చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్రంలో బీసీలకు నామినేటెడ్ పదవుల్లో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. అలాగే నెల్లూరులో బీసీ భవన్ పూర్తి చేయాలని పలువురు కోరగా, రూ.5.27 కోట్లుతో నెల్లూరులో బీసీ భవన్ పూర్తికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. వందలాది కోట్ల రూపాయలను బీసీలసంక్షేమానికి ప్రభుత్వం ఖర్చుచేస్తుందని మంత్రి పునరుద్ఘా టించారు. జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆదర్శ భావాలను భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా ప్రతిఏటా ఆయన జయంతిని ఘనంగా నిర్వహించుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జేసీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, బీసీ కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాసులు,పలువురు బీసీ సంఘనాయకులు,బీసీ సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దర్జాగా ప్రభుత్వ చేతిబోరు ఆక్రమణ- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర–కలువాయి : స్థానిక వెంకయ్య గుడి స్వామి సమీపంలోని టైలర్స్ కాలనీలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన చేతి బోరును ఆక్రమణకు గురైంది, వివరాల్లోకి వెళితే గతంలో కలువాయి సర్వే నంబర్ 933 లో టైలర్స్ కాలనీ ఏర్పాటుచేసి టైలర్ లకు ఒక్కొక్కరికి, నాలుగు సెంట్లు లెక్కన ప్లాట్లు మంజూరు చేశారు, అవసరాలు మేరకు నీటి సదుపాయం కోసం అక్కడ ఒకే ఒక్క బోరు బోర్ ఏర్పాటు చేశారు , అయితే ఆ బోరును ఒక ప్లాట్లో సంబంధించి ,ప్రభుత్వ బోరు ఆక్రమణ చేసి చుట్టూ ప్రహరీ నిర్మాణం చేశారు, సంబంధిత అధికారులు మాత్రం మాకు ఏం పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నారు, ఇప్పటికైనా, జిల్లా స్థాయి అధికారులు,చొరవ చూపి ఆక్రమణ తొలగించి బోరు వినియోగంలోకి తీసుకోరావాలని ,ప్రజలు కోరుకుంటున్నారు.

పంట చేతికొచ్చింది, రేటు చేయి జారింది

విశాలాంధ్ర–వరికుంటపాడు: మండలంలోని విరువూరు పరిసర ప్రాంతాల్లో దొండ పంట ను విస్తారంగా సాగు చేశారు.గత కొంతకాలం నుంచి రైతుకు అండగా నిలిచిన దొండ నేడు కుప్పకూలిన ధరలతో రైతుకు నష్టాలను మిగి ల్చింది.ఈ సందర్భంగా రైతు విశా లాంధ్ర విలేఖరితో మాట్లా డుతూ దొండ పంట మాత్రం చేతికి వచ్చింది, ధరలు మాత్రం చేజారిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కేజీ దొండ కేవలం 5 నుంచి 6 రూపాయలు మాత్రమే ధర పలుకుతున్నట్లు రైతు తెలి పారు. వ్యవసాయ ఖర్చులు అధికంగా ఉండడం, పంటకి సరైన ధర లేకపోవడంతో నష్టాలు వస్తున్నట్లు రైతు తెలిపారు.

పిల్లల్లో ఆరోగ్య సమస్యలపై అవగాహన

విశాలాంధ్ర -ముత్తుకూరు: చిన్నపిల్లల్లో తలెత్తే ఆరోగ్య సమస్యలపై తల్లి దండ్రులు జాగ్రత్తలు వహించాల్సి ఉంటుం దని ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మనమ్మ తెలిపారు. పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా ఈనెల 8 నుండి 22 వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం అంగ న్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలు ఇన్ఫెక్షన్లు అనే అంశంపై అవగాహన కల్పించడం జరిగింది. చిన్న పిల్లలకు వారి ప్రవర్తన విచిత్రంగా ఉంటుందని, తల్లులు ప్రధానంగా వారిని ప్రతినిత్యం పరిశీలిస్తుండాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే వారిలో ఏమైనా వ్యాధి నిరోధక శక్తి తగ్గి వ్యాధులు బారిన పడతారేమోనన్నా ఆలోచన బయటపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దేవి, అంగన్వాడి వర్కర్లు సుప్రజ, శ్రావణి, శైలజ, మునిరత్న పాల్గొన్నారు.

క్రూయిజర్ హైరైడర్‌ను ఆదరించండి

విశాలాంధ్ర-నెల్లూరు (టౌన్): టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఈరోజు అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌లో భద్రత, సౌకర్యం, సౌలభ్యాన్ని పునర్నిర్వచించే ఫీచర్ అప్‌గ్రేడ్‌లను ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. అర్బన్ క్రూయి జర్ హైరైడర్ , వాహనాల అమ్మకాల మైలురాయిని దాటింది. అసాధారణమైన ఇంధన సామర్థ్యం, శక్తివంతమైన పనితీరు, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ లో మెరుగైన భద్రత ఫీచర్లు జోడించబడ్డాయి. . సౌకర్యం కోసం , యాంబియంట్ లైటింగ్, అత్యుత్తమ సాంకేతికత, అధునాతన భద్రత , ఉన్నతమైన సౌకర్యం అందించాలనే మా నిబద్ధతకు నిదర్శనం. ఈ తాజా అప్‌గ్రేడ్‌లతో, హైరైడర్ వినియోగదారులను ఆకర్షిస్తుందని, భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్నలలో ఒకటిగా దాని స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటుందని విశ్వసిస్తున్నాము" అని అన్నారు. ప్రారంభధర రూ. 11.34 లక్షల తో లభిస్తుంది. బుకింగ్‌లు ఇప్పుడు తెరవబడ్డాయి. కస్టమర్‌లు తమ సమీప టొయోటా డీలర్‌షిప్‌ను సందర్శించవచ్చు లేదా https://www.toyotabharat.com వద్ద ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

-విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: స్థానిక బాలాజీ నగర్, పూలే బొమ్మ సెంటర్ వద్దనున్న మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు, నవనిర్మాణ వ్యవస్థాప కులు, రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరు రాము ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పూలే జయంతి సందర్భంగా శు క్రవారం నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా రాము మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి అని కొనియాడారు. పూలే దంపతుల ఆశయాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని అభిప్రాయం వ్యక్తం చేశారు. పూలే అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ పయనించి బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ సేన నాయకులు ఆర్కాట్ కుమార్, కిన్నెర మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కలువాయి : జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కలువాయి తాసిల్దార్ ఆఫీస్ లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా తాసిల్దార్ శ్యాంసుందర్ రాజు మాట్లాడుతూ దశాబ్దాల కిందటే స్త్రీ విద్యను ఆవశ్యకతను తెలిపారు, అదేవిధంగా అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు, బాల్య వివాహాలను నిర్మూలన కృషి చేసినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో, డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు, మంజుల సీనియర్ అసిస్టెంట్ నిజమాల తిరుపతయ్య, సర్వేయర్ హజరత్ , వీఆర్వోలు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నోషనల్ ఖాతాల మార్పు కొరకు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-జలదంకి: పట్టాదారు పాసుపుస్తకాలు, నోషనల్ ఖాతాలు సాధారణ ఖాతాలుగా మార్చుకొనుటకు ఈనెల 14వ తేదీ వరకు సంబంధిత సచివాలయాలలో కానీ, వీఆర్వోల కు కానీ రైతులు అర్జీలు అందజేయాలని జలదంకి మండల తాసిల్దార్ ప్రమీల మండల రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని మండల రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మహాత్మ జ్యోతిరావు పూలేకి నివాళులర్పించిన పర్వత రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో లిసామాజిక సంస్కర్త, బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే.. జయంతినిలి పురస్కరించుకొని..పూలే చిత్రపటానికి వైఎస్ఆర్సిపి జిల్లా బీసీ నాయకులతో కలిసిలి .వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులర్పించారు.ఈ సందర్భంగా లిబీసీల అభ్యున్నతికి, మహిళా విద్యావ్యాప్తికి పూలే చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి.. జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.పూలే చేసిన కృషి ఫలితంగా ఈరోజు సమాజంలో బీసీ వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరూ.. స్వేచ్ఛ, సమానత్వంతో అన్ని హక్కులు పొందుతూసమాజంలో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు.అదే స్ఫూర్తితో వైయస్ జగన్మోహన్ రెడ్డి నా ఎస్టీ, ఎస్సీ, నా బీసీ, నా మైనారిటీ అని వారందరినీ ముందుకు తీసుకురావాలని ఆలోచనతో అనేక సంక్షేమ ఫలాలు అందించిన విషయం మనందరికీ తెలిసిందేనన్నారు.ఇదే వరవడితో భవిష్యత్తులో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ద్వారా.. మరింత మెరుగ్గా బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోషణ పక్వాడా కార్యక్రమం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం సంగమేశ్వర ఎస్టి కాలనీలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటాచలం ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం బాలింతలు గర్భవతులు తీసుకోవలసిన ఆహారం జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించాం అన్నారు. అదేవిధంగా ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలు జరుగుతుంటే తమకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం సర్వేపల్లి నియోజకవర్గం లోని పొదలకూరు వెంకటాచలం మనుబోలు మండలాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ అంగనవాడి టీచర్లు కుడుముల సుజన, కోసూరు లక్ష్మి, మునెమ్మ,నిర్మల, విజ యమ్మ, లక్ష్మి అదేవిధంగా వెంకన్నపాలెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం నందు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భవతులు,తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా. బోలా శీను

విశాలాంధ్ర-మనుబోలు: సామాన్య పేద రైతు కుటుంబంలో కుటుంబంలో జన్మించి.బీజేపీ లో కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పలు బాధ్యతలు చేపట్టి నేడు ఏఎంసీ డైరెక్టర్గా నియామకం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు,ఇంకా మరెన్నో పదవులు పొందాలని భగవంతుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూఎన్డీఏ కూటమి నేతలు అభినందనలు శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు ప్రసాద్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకి అంతరాయం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం1 గంట వరకు కూల్లూరు కరెంట్ సబ్ స్టేషన్ పరిధిలోని ట్రీ కారణంగా మండలంలో విద్యుత్ కి అంతరాయం కలుగుతుందని , కనుక విద్యుత్ వినియోగదారులు సహకరించాలని, ఏఈ జయ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

కుల వ్యవస్థపై తిరగబడ్డ పూలే

విశాలాంధ్ర-కావలి: కావలి అభ్యుదయ వాది సంఘ సంస్కర్త బడుగు బలహీన వర్గాల దార్శనికుడు మహాత్మ జ్యోతి రావు ఫూలే 198 వ జయంతి సందర్భంగా కావలి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఫూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జ్యోతిరావును జ్యోతిబా అనేవారు బా గౌరవ మర్యాదలను సూచిస్తుంది శూద్రులు అతి శూద్రులు విముక్తికి విద్య ఆయుధమని 1848 లో దళిత బాలికలకు స్త్రీలకు పాఠశాలు ప్రారంభించిన తొలి భారతీయుడు ఫూలే వితంతు వివాహాలు ప్రోత్సాహించారు దేవదాసి సతీసహగమన దురచారాలకు వ్యతిరేకంగా రైతు పన్నుల రద్దుకు సాగు నీటి కాలువ నిర్మాణానికి కార్మిక సమస్య పరిష్కారానికి ఉద్యమం నడిపారు క్షురకులకు బ్రహ్మణ స్త్రీలకు గుండు గీయవద్దని బ్రహ్మణ వడ్డీ వ్యాపారులు ఉచ్చులో పడకుండ రైతులను చైతన్యపరిచారు బ్రహ్మణ అచారాలు చందన భావాలు విగ్రహారాధన కులవ్యవస్థకు వ్యతిరేకంగా శు ద్రులను చైతన్య పరచారు. దళితులకు విద్య సమానత్వం సామాజిక హక్కులు రాజకీయ ప్రవేశం కల్పించారు జ్యోతి బా తన సంపాదనంత విద్యలతాలకు సేవ సంస్థలకు సామాజిక కార్యక్రమాలకు ఖర్చు పెట్టారు మహిళ విముక్తి దళితులకు కోసం జీవితాన్ని త్యాగం చేసిన జ్యోతిబా ఫూలే ఈ ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు సిపిఐ పట్టణ కార్యదర్శి కె నాగరాజు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ ఆర్ఎవిను ఆవిష్కరించిన వేమిరెడ్డి విజయభాస్కర్

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ:సరికొత్త ఫీచర్ ను నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు నగరంలోని స్థానిక హరినాథపురం నందు గల వి బి ఆర్ కార్యాలయంలో అంతర్జాలం ద్వారా ఫీచర్ను విజయవంతంగా ప్రారంభించారుఈ సందర్భంగా వి బి ఆర్ మాట్లాడుతూ ద్వారా విద్యార్థులు తమ సందేహాలను సులభంగా నివృత్తి చేసుకోవచ్చు న్నారు. ఈ విప్లవాత్మక సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థులకు సులభమైన సమర్థవంతమైన జవాబును అందిస్తుందని, ప్రతి విద్యార్థి దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఎన్ లెర్న్ టీం లీడర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. టీం లీడర్ దాసరి శరత్ బాబు మాట్లాడుతూ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మార్గదర్శకత్వంలో టీమ్ అభివృద్ధి చేసిన సందేహ పరిష్కార ఫీచర్ రూపొందించడం ఆనందంగా ఉందన్నారు ఈ అత్యాధునిక ఫీచర్ అందుబాటులోకి రావడంతో విద్యార్థులు తక్షణ స్పందనతో తమ సందేహాలను పరిష్కరించుకునే అవకాశం పొందుతున్నా రన్నారు.

ఘనంగా పూలే జయంతి

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పోలీస్ స్టేషన్ లో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే సంఘసంస్కర్త అని కొనియాడారు ఆయన ఆశలను యువత ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు

ప్రముఖుల కార్యక్రమాలు పాఠశాలల్లో నిర్వహించాలి

విశాలాంధ్ర -కొండాపురం ::ప్రముఖుల జయంతులు, వర్ధంతుల్ని అధికారిక కార్యక్రమాలుగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. 2025లో జనవరి నుంచి డిసెంబర్ వరకు 22 మంది ప్రముఖుల జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి, అక్షయ తృతీయ రోజున బసవేశ్వర జయంతి, మే 7న అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. వివిధ శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు, కలెక్టర్లు ఆయా రోజుల్లో వీటిని నిర్వహించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమాలను సంబంధిత అధికారులు పాఠశాలల్లో నిర్వహిస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. సంబంధిత ప్రముఖ వ్యక్తుల జీవిత విశేషాలు, వారు చేసిన సేవలు గురించి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలని ఆయన పేర్కొన్నారు.

పోషణ పక్వాడను గర్భిణీలు సద్వినియోగం చేసుకోండి: సిడిపిఓ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: పిల్లలు, గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత తొలగించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ పక్వాడను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ శర్మిష్ట అన్నారు. శుక్రవారం వలేటివారిపాలెం మండలం అత్తింటివారిపాలెం అంగన్వాడీ సెంటర్ లో సీడీపీఓ శర్మి ష్ట అధ్యక్షతన 7వ జాతీయ పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత, హ్యాండ్ వాష్, కిశోర బాలికలు, గర్భవతులు కు అనీమియా పై అవగాహన కల్పించటం జరిగినది. అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు, పాపకు అన్నప్రాసన, కార్యక్రమం లు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సీడీపీఓ శర్మిష్ట మాట్లాడుతూ గర్భిణీ లకు, బాలింతలకు పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత, బిడ్డ మొదటి 1000 రోజుల యొక్క ప్రాముఖ్యత, పోషణ్ ట్రాకర్ ఆఫ్ ఏ విధంగా ఉపయోగించుకోవాలి, పోషకాహార లోపం తో ఉండే పిల్లలను ఎలా సంరక్షించాలి అనే విషయాన్నితెలియజేశారు. పిల్లల్లో వచ్చే రక్తహీనతను పోగొట్టేందుకుపోషకాలతో కూడిన పదార్థాలను సక్రమంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీడీపీఓ శర్మిష్ట, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ నిహారిక, స్కూల్ టీచర్ భారతి లక్ష్మి, సూపర్వైజర్ సునీత,పీ ఎస్ నాగదుర్గ, వెంకటేశ్వర్లు,ఎంఎస్ కె వాణి, అంగన్వాడీ కార్యకర్తలు రాధ, భారతి, హైమావతి, రమ, ధనలక్ష్మి, మనోహర్, ఆయాలు ప్రసన్న, ఆశ వరలక్ష్మి, గ్రామస్థులు పాల్గొన్నారు

ఆదర్శనీయులు జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర -జలదంకి: బడుగు బలహీనవర్గాల ప్రజల అభ్యున్నతి, సమసమాజ స్థాపన కోసం జ్యోతీ రావుపూలే తమ జీవితాన్ని అంకితం చేశారని,అందరికీ ఆయన ఆదర్శ నీయులని జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టె వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని జనసేన నేత నిమ్మలపల్లి రామ చైతన్య నివాసంలో పూలే 198 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొట్టె వెంకటేశ్వర్లు పాల్గొని పూలే సేవలను కొనియాడారు. పూలే ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు తోట మురళి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ముడి కిషోర్ రెడ్డి, జనసేన నాయకులు మధు,పాలంకి మాలకొండయ్య,బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షులు వంటేరు రాకేష్ రెడ్డి, టీడీపీ యువ నాయకులు హరి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏడవ జాతీయ పౌష్టికాహార మహోత్సవాలు

విశాలాంధ్ర-గుడ్లూరు: మండలంలో తెట్టు సెక్టార్ లోని చేవూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్ నందు పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం చిన్నపిల్లల్లోని ఇన్ఫెక్షన్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు ప్రాజెక్ట్ సి.డి.పి.ఓ టి.అరుణ కుమారి మాట్లాడుతూ చిన్న పిల్లలు (హ్యాండ్ వాష్)చేతులు శుభ్రంగా కడుక్కోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తల్లులు చిన్న పిల్లలకు వ్యక్తిగత శుభ్రతను నేర్పించాలని,హ్యాండ్ వాష్‌పై తల్లులకుఅవగాహన కల్పించారు. గర్భవతులకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు శుభ్రంగా కడుక్కోవాలని ఇంటి పరిశుభ్రతను పాటించాలని ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండాలని వ్యక్తిగత శుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణ,సూపర్వైజర్ కామేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు పి .హీలేన్ కుమారి, కే.నళిని, కే సునీత మరియుగర్భవతులు,బాలింతలు,చిన్న పిల్లలు, తల్లులు పాల్గొన్నారు

ట్రాక్టర్ నుంచి జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర- వరికుంటపాడు: మండలంలోని పెద్దిరెడ్డిపల్లికి చెందిన కృష్ణ (38) ఉదయగిరి మండలం నుంచి ఇటుకలు లోడ్ చేసిన ట్రాక్టర్ లో పామూరుకి వచ్చి అన్లోడ్ చేసి తిరిగి వెళుతుండగా ప్రకాశం జిల్లా పామూరు మండలం తిరగల దిన్నె సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద ట్రాలీ నుంచి అతను జారీ పడడంతో ట్రాక్టర్ చక్రం అతని పైకి ఎక్కడంతో అతను అక్కడికక్కడే చనిపోయాడు. సమాచారం తెలుసుకున్న పామూరు పోలీసులు మృతుని బంధువులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు

ఘనంగా పూలే జయంతి కార్యక్రమం

పూలే విగ్రహానికి నివాళులర్పించిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర-కందుకూరు: భారత సమాజంలో అణగారిన వర్గాలకు విద్యతోపాటు స్వేచ్ఛ స్వాతంత్రం హక్కుల స్వాలంబన కోసం తుది శ్వాస వరకు శ్రమించిన మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం సిపిఐ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పట్టణ పరిధిలో కోవూరు రహదారిలో గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య మాట్లాడుతూ ఆధునిక భారత సమాజంలో అణగారిన వర్గాల కు ఆ వర్గాల ప్రజలకు అండగా నిలబడిన బలహీనవర్గాల ముద్దుబిడ్డ పూలే అని కొనియాడారు. రెండు శతాబ్దాల క్రితం అంబేద్కర్ కన్నా ముందు భారత సమాజంలో బలహీన వర్గాలకు విద్య అందనంత దూరంలో ఉన్న నేపథ్యంలో పాఠశాలలు ఏర్పాటు చేసే అక్షర విజ్ఞానం అందించిన అపార మేధావి పూలే అని కొనియాడారు. స్వయంగా తన భార్యతో మహిళలకు పాఠశాలలు పెట్టించి వంటింటికే పరిమితమైన మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు పూలే అని అన్నారు. అలాంటి పూలే ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనందమోహన్, దుర్గాప్రసాద్, బాల బ్రహ్మాచారి, ఉప్పుటూరి మాధవరావు,అల్లూరి చంద్ర, పెయింట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బిట్రా శీను, మద్దాల రాముడు, దమ్ము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

జ్యోతిరావు పూలేకు ఎంపిడిఓ నివాళులు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరులోని మండల పరిషత్ కార్యాల యంలో ఎంపిడిఓ భవాని సిబ్బందితో, రాజ కీయ నాయకులతో జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా అయ న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పలువురు రాజకీయ నాయకులు టిడిపి ఎస్సి సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పచ్చి గళ్ల రత్నం,శ్రీకి రెడ్డి రాఘవ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి,మండల కార్యాలయం సిబ్బంది పూలు చల్లి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ భవాని మాట్లాడుతు జ్యోతిరావు పూలే కుల నిర్మూలన తో పాటు మహిళల అభివృద్ధికి కృషి చెసార ని ,పూలే అతని బార్య సావిత్రి బా యి పూలే భారత దేశం లో మహి ళా విద్యకు మార్గదర్శకులని,పూలే బాలికలు కోసం మొదటి పాఠశాల ను 1848 లో పూణే లో ప్రారంభిం చారని తెలియజేసారు.

మండల కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర-వరికుంటపాడు: ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ, శ్రీ షిరిడి సాయి బాబా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సుంకర వెంకటాద్రి ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరం మూడవ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వరికుంటపాడు మండల టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, రామాపురం సర్పంచ్ ఆరెకొండ వెంకటరత్నం (తల్లి) లు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వారిని దుశ్శాలువ తో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా భక్తులు భారీగా హాజరయ్యారు.

తిరునాళ్ళు ప్రత్యేక బస్సులు: ఆర్టీసి డిఎం

విశాలాంధ్ర-రాపూరు:అత్యంత వైభ వంగా జరిగె ప్రముఖ పుణ్యక్షేత్రమై న శ్రీ స్థంభాలగిరిశ్వర స్వామి (దేవుని వెల్లంపల్లి) తిరు నాళ్ళకు రాపూరు నుండి ప్రత్యేక ఆర్టీసి బస్సులు తిరుగుతాయని డిపో మేనేజర్ వై అనిల్ కుమార్ తెలియజేసారు. ఈ సందర్భంగా వై అనిల్ కుమార్ తెలియజేస్తూ ఈ నెల 14 వ తేది నుండి 15 వ తేది వరకు దేవుని వెల్లంపల్లి లో జరిగే తిరునాళ్ళ మహోత్సవ సందర్భంగా రాపూరు ఆర్టీసి డిపో నుండి ప్రత్యేక బస్సులు 14 వ తేది ఉదయం నుండి 15 వ తేది వరకునడపబడు నని కావున రాపూరు ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వై అనిల్ కుమార్ తెలియజెసారు.

ఆర్టీసి డిపో లో ఎన్ఎంయుఏ గేట్ మిటింగ్

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు ఏపిఎస్ ఆర్టీసి డిపోలో ఎన్ఎంయు ఏ కార్యదర్శి ఏ వి రమణయ్య అధ్య క్ష్యంలో గెట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్బంగా ఏ వి రమణయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మే రకు శుక్రవారం రాపూరు ఆర్టీసి ఉ ద్యోగుల సమస్యల పై రాష్ట్ర కమిటీ ఎండి కి మెమోరాండం ఇచ్చినప్పటికి సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన తెలియజేసారు. ఉద్యోగుల ఉద్యోగ భద్రత సర్క్యూలర్ అమలు చెయ్యాలని, ప్రమోషన్లు వెంటనే ఇ వ్వాలని ఈహెచ ఎస్ స్థానం లో పా త వైద్య విధానాన్ని అమలుచె య్యాలని, ఉద్యోగుల అవసరాన్ని బట్టిఈ ఓ ఎల్ ఇవ్వాలని,ఏపి ఎస్ ఆర్టీసి లో వున్న విధంగా క్యాడర్ స్ట్రెంగ్త్ అమలు చెయ్యాలని, నైట్ అవుట్ అలవెన్స్ 400రూపాయలు ఇవ్వాలని, డిమాండ్ చేసారు. గ్యా రేజి కార్యదర్శి కె. సుధాకర్ మాట్లా డుతు గ్యారేజి లో అనేక సమస్య ల తో ఉద్యోగులు బాధ పడుచున్నార ని, సరైన స్పేర్ పార్ట్స్ లేవని, సరైన టూల్స్ లేవని ఉద్యోగులు పై పని భారం పెరిగిందని తెలియజేసారు. అలాగే ఈ నెల 17 వ తేది ప్లే కార్డు లతో నిరసన తెలియజేయాలని రా ష్ట్ర కమిటీ పిలుపునిచ్చారని దానికి సిద్ధంగా ఉండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో గ్యారేజి ప్రెసిడెంట్ వి. హరిబాబు సిసిఎస్ డెలిగేట్ ఎస్ కె. నిస్సార్ అహ్మద్,టి. భాస్కర్ రావు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

వంచన పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి: 2019 -24లో జరిగిన పాలన వివరిస్తూ స్పెక్ట్రమ్ పబ్లిషర్స్ అధినేత మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సామాజిక వేత్త, పాత్రికేయులు డాక్టర్ డి. ఉదయ కుమార్ రచించిన వంచన (2019-24) పుస్తకాన్ని కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ గత ఐదేళ్ల పాలనలో అరాచకాలు, దోపిడీలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు జరిగాయని, విధ్వంసాలు సృష్టించారని తెలిపారు. ఈ పుస్తకాల ముద్రణకు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి ఆర్థిక సహకారం అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరివీధి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ పార్కిన్సన్స్ వ్యాధి దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ప్రపంచ పార్కిన్సన్స్ వ్యాధి దినోత్సవం 2025 సందర్భంగా, ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నాడీ సంబంధిత రుగ్మతలలో ఒకటైన పార్కిన్సన్స్ వ్యాధిపై దృష్టిని ఆకర్షించడానికి ఒక ప్రెస్ మీట్ నిర్వహించబ డుతోంది. ఈ విలేకరుల సమావేశంలో అపోలో ఆసుపత్రి డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, అపోలో ఆసుపత్రి న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ బిందు మీనన్ ,న్యూరాలా జిస్టులు డాక్టర్ రష్మీ, డాక్టర్ ముత్తరాజు శివ శంకర్ లు పాల్గొని ప్రజలలో అవగాహన పెంచడం, ముందస్తు గుర్తింపు యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయడం, సంరక్షణకు ప్రాప్యతను మెరుగుపరచడం మరియు రోగులు మరియు సంరక్షకులు ఎదుర్కొంటున్న శారీరక, భావోద్వేగ మరియు సామాజిక సవాళ్లను పరిష్కరించడంపై దృష్టి పెడుతుందని సూచించారు. ప్రకంపనలు, దృఢత్వం, కదలిక మందగించడం మరియు సమతుల్యత ఇబ్బందులతో కూడిన పార్కిన్సన్స్ వ్యాధి తరచుగా తప్పుగా అర్థం చేసుకోబడుతుంది మరియు నిర్ధారణ చేయబడదు, ముఖ్యంగా దాని ప్రారంభ దశలలో. వృద్ధాప్య జనాభాతో, భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి భారం వేగంగా పెరుగుతోంది. దీని ప్రాబల్యం పెరుగుతున్నప్పటికీ, అవగాహన, రోగ నిర్ధారణ మరియు దీర్ఘకాలిక నిర్వహణలో గణనీయమైన అంతరం ఉంది.పార్కిన్సన్స్ బారిన పడిన వారికి మద్దతు ఇచ్చే మరియు దాని కారణాలు మరియు నివారణపై పరిశోధనను ప్రోత్సహించే కరుణ మరియు సమాచారం ఉన్న సమాజాన్ని సృష్టించడం దీని లక్ష్యం అని తెలిపారు. ఈ పత్రికా విలేఖరుల సమావేశంలో అపోలో ఆసుపత్రి యూనిట్ హెడ్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలో విప్లవాత్మక మార్పులు

అపోలో హాస్పిటల్లో అందుబాటులోకి రోబోటిక్ సర్జరీ

లిలపోలో ఆసుపత్రి సీనియర్ఆర్థోపెడిక్ వైద్యులు డా. శశిధర్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-కందుకూరు:: నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో ఇప్పటివరకు మహ నగరాలకే పరిమితమైన రోబోటిక్ సర్జరీని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నెల్లూరు అపోలో హాస్పిటల్లో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు అత్యాధునిక టెక్నాలజీతో నిర్వహించే ఈ రోబోటిక్ సర్జరీ ఇప్పటికే విజయవంతమైంది. నెల్లూరు జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల వారి సౌకర్యార్థం ఈ రోబోటిక్ సర్జరీ ఇప్పుడు నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆర్థోపెడిక్ సీనియర్ కన్సల్టెంట్,మరియు రోబోటిక్ నీ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో నిర్వహించే మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలో అనేక ఇబ్బందులు ఉండేవని అన్నారు. అయితే రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీ ద్వారా, కచ్చితత్వంతో పాటు, రోగికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండడం, నొప్పి కోత తక్కువగా ఉండడం, త్వరగా రికవరీ కావడం వంటివి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ రోబోటిక్ సర్జరీలో ముందుగా సిటీ స్కాన్ ఆధారంగా కంప్యూటర్లో నమూనాను రూపొందించుకుని, ఆ తరువాత రోగి ఏ భాగంలో ఆపరేషన్ చేయాలో ఒక ఖచ్చితమైన వర్చువల్ ప్లానింగ్ ఏర్పాటు చేసుకొని రోబోటిక్ ఆర్మ్ అసిస్టెడ్ టెక్నాలజీ ద్వారా వైద్యులు ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేస్తారని చెప్పారు. దీని ద్వారా రోగి త్వరగా కోలుకోవడంతోపాటు, శాస్త్ర చికిత్స అనంతరం కూడా నొప్పి లేకుండా, తన సాధారణ కార్యకలాపాలను కొనసాగించుకోగలుగుతారని వెల్లడించారు. మహా నగరాలకే పరిమితమైన ఈ మోకాళ్ళ మార్పిడి రోబోటిక్ సర్జరీని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్లో అందుబాటులోకి తీసుకువచ్చామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మా పేషెంట్ల ట్రీట్మెంట్ కొరకు ప్రతినెల రెండవ శుక్రవారం రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు డాక్టర్ శశిధర్ రెడ్డి కందుకూరు డాక్టర్ అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్ లో అందుబాటులో ఉండెనుడాక్టర్ అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్డాక్టర్ అజ్మల్ హుస్సేన్ డాక్టర్ ఆసియా బేగం, డాక్టర్ రహీం, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దగుమాటి

విశాలాంధ్ర-కావలి: సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, బహుజన చైతన్య దీప్తి, వివక్షలపై పోరాడి,మహిళా విద్యకు విశేష కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి టిడిపి కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలు జరిగాయి.. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కావలి పట్టణం మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్ లో పార్టీ నాయకులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు..ఎమ్మెల్యే మాట్లాడుతూ..మహాత్మా జ్యోతిరావుపూలే నవతరానికి ఆదర్శప్రాయుడని సమాజంలో కులవ్యవస్థ నిర్మూలన,స్త్రీ,పురుషులకు సమాన హక్కుల కోసం ఎంతగానో పోరాడిన సామాజిక యోధుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అట్టడుగువర్గాల ఆత్మగౌరవ పోరాటానికి విద్యనే ఆయుధంగా అందించిన పూలే మహాశయుని ఆశయసాధనకి కృషి చేయడం మనందరి బాధ్యత అని కావలి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటారని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు మహాత్మా జ్యోతిరావ్ పూలే అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర-ముత్తుకూరు : సాంఘిక సంస్కర్త జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ స్వప్న పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారులు ప్రదీప్, శ్రీనివాసులు, సర్వేయర్ అనురూప్, కార్యాలయ సిబ్బంది గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే సమాజంలో ఆనాడు నెలకొన్న బడుగు బలహీన వర్గాలకు హాని కలిగించే సాంప్రదాయాలపై పోరాటం చేసిన గొప్ప సాంఘిక సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో శివ భాస్కర్ రావు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర-గుడ్లూరు: సాంఘిక సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండలంలోని గుడ్లూరు బస్టాండ్ ప్రక్కన పోలీస్స్టేషన్ పక్కన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మంగారావు, ఎంపీడీవో పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే సమాజంలో ఆనాడు నెలకొన్న బడుగు బలహీన వర్గాలకు హాని కలిగించే సాంప్రదాయాలపై పోరాటం చేసిన గొప్ప సాంఘిక సంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముప్పరపు కిషోర్, గాండ్ల హరిప్రసాద్, జీవీ వెంకటేశ్వర్లు, తాటిపర్తి రమేష్, సీనియర్ జర్నలిస్ట్ భాష, మల్లికార్జున, శీను కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి తరలిన టిడిపి శ్రేణులు

గాలికు శుభాకాంక్షలు తెలిపిన సోమిరెడ్డి, నోడా చైర్మన్

విశాలాంధ్ర-మనుబోలు: ఏఎంసీ చైర్మన్గా ప్రమాణస్వీకారం చేసిన గాలి రామకృష్ణారెడ్డి ను ఆశీర్వదించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. సర్వేపల్లి నియోజకవర్గం ఏఎంసి చైర్మన్గా వెంకటాచలంలో గాలి రామకృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంలో మనుబోలు మండల వ్యాప్తంగా టిడిపి నేతలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మచ్చలేని వ్యక్తి నిత్యం పార్టీ మనుబడుకు పాటుపడ్డ నేత సోమిరెడ్డి కుడి భుజం నమ్మిన బంటుల గత 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో సేవలందిస్తున్న గాలి రామకృష్ణారెడ్డి ఆశీర్వదించేందుకు మనుబోలు మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండల టిడిపి వైస్ ప్రెసిడెంట్ మధు నాయుడు, మస్తాన్ నాయుడు బొమ్మ సురేంద్ర, మాజీ మండల వైస్ ఎంపీపీ మన్నెమాల భాస్కర్ రెడ్డి, తాటిపర్తి రమణయ్య, పచ్చిపాలరామిరెడ్డి, తిక్కవరపు సుధాకర్ రెడ్డి, రాయపనేని కిరణ్, రమేష్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, దండు చంద్రశేఖర్ రెడ్డి, సాని వెంకటరమణయ్య, పొట్టేలు ప్రసాద్, మహేంద్ర ,చల్లగిరి ప్రసాద్ ,అమీర్ భాష, అల్లాం రెడ్డి రవీందర్ రెడ్డి, వేడుచర్ల వెంకట రమణారెడ్డి, శివకుమార్, సుధీర్, మధుసూదన్ రావు, శానంపూడి సురేందర్ రెడ్డి ,ఉడతామస్తానయ్య,రాజేంద్ర, పుండ్ల బ్రదర్స్ రామ్మోహన్ రెడ్డి, కోదండ రామిరెడ్డి, మాసం భాయ్, నూనె లక్ష్మయ్య ,ఉడతా విజయ్, తదితర నాయకులు ఉన్నారు

ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారికి ఘన నివాళులర్పించడం జరిగినది జిల్లా బీసీ సెల్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సాధికార సమితిల కన్వీనర్ పిఎల్ రావు ఆధ్వర్యంలో నివాళులర్పిస్తూ ఈ సందర్భంగా వారు నిమ్న వర్గాల కోసం మహిళా వికాసం మూఢనమ్మకాలపై దురాగాతాలపై పేద బడుగు బలహీన వర్గాలను చైతన్యపరిచి ఈ దేశంలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు పాలిసెట్టి, గౌడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అన్నం దయాకర్ గౌడ్, జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కపిర శ్రీనివాసులు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కంచి జ్ఞానేంద్ర, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తాళ్ల స్వామి, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి ఉప్పు భాస్కర్, బీసీ ఫెడరేషన్ నాయకుడు గంధం అంకయ్య, చేనేత ఐక్యవేదిక కన్వీనర్ ఆశ సురేష్, బీసీ సెల్ నగర కన్వీనర్ ఆర్ కే టి రాజా, బాపనపల్లి శశిధర్, తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగినది